లక్ష్మమ్మ

1950

కథాసంగ్రహం

...దుర్గి గ్రామంలో ముసలప్పనాయుడు ఒక మోతుబరి రైతు. ఆయన భార్య పేరమ్మ. కోటయ్యనాయుడు, రామయ్య వీళ్లిద్దరూ ముసలప్పనాయుడి కొడుకులు. ఈ యిద్దరు కొడుకుల మధ్య ఆయనకు పెండ్లీ యీడువచ్చిన ఒక కూతురుంది. ఆ అమ్మాయి పేరు లక్ష్మమ్మ.

అట్లతద్దెనాడు లక్ష్మమ్మ తోటలో ఉయ్యాల ...గుతూవుంటుంది. లింగాలపురంనుంచి కోడెల బేరా...కి ముసలప్పనాయుణ్ణి కలుసుకోవడానికి వచ్చిన ...ంకయ్యనాయుడు, అతని స్నేహితుడు రామానా...యుడు ఆ అమ్మాయిని చూస్తారు. లక్ష్మమ్మ రూపురేఖావిలాసాలు వెంకయ్య నాయుణ్ణి ఆకర్షిస్తాయి.

కోడెల వ్యవహారం ముగిశాక లక్ష్మమ్మ పెండ్లి ...షయంలో రామానాయుడు ముసలప్పనాయుడితో ప్రస్తావిస్తాడు. ఇల్లరికం యిష్టం వుండే పక్షంలో తన ...తురు శ్రీలక్ష్మిని వెంకయ్యనాయుడి కిచ్చి పెండ్లి చేయడానికి తన కెల్లాంటి అభ్యంతరం లేదని ఖచ్చి...ంగా చెబుతాడు ముసలప్పనాయుడు. వెంకయ్య నాయుడు ఇల్లరిక వ్యవహారాన్ని తన అన్న సుబ్బా...





నాయుడికి తెలియ జేస్తాడు. ఆదర్శసోదరుడు సుబ్బానాయుడు తమ్ముని మనస్సునుగ్రహించి ఇల్లరికానికి ఒప్పుకుంటాడు. వెంకయ్యనాయుడు ఇల్లరికం పోవడం తల్లి వెంకమ్మకు చెల్లెలు పిచ్చమ్మకు సుతరాం యిష్టం లేదు. 'కోడలికోసం పోయికోడల్ని తెచ్చావే కొడుకు' అంటూ గండుకుకల్లాంటి ఆరెండు ఘటాలు నోరూనోరూ కొట్టుకుంటాయి.

రంగ రంగ వైభోగాలతో వెంకయ్యనాయుడికి లక్ష్మమ్మకి పెండ్లి జరుగుతుంది సుబ్బానాయుడి యింట్లో. పెండ్లి సందర్భంలో జరిగిన నృత్యంలో రాధ అనే దేవదాసికి లక్ష్మమ్మ తన ఉంగరాన్ని బహూకరిస్తుంది. రాధ కన్ను వెంకయ్యనాయుడిమీద ప్రప్రథమంగా పడుతుంది.

వెంకయ్యనాయుడు లక్ష్మమ్మ చిలకా గోరంకుల్లాగా దాంపత్య జీవితాన్ని గడుపుతూ వుంటారు. లక్ష్మమ్మ గర్భం ధరిస్తుంది.

వేణుగోపాలస్వామి ఆలయంలో రాధ నృత్యాన్ని వెంకయ్య నాయుడు మరోసారి తిలకిస్తాడు. రాధ కొంటెచూపులు అతన్నిమంత్ర ముగ్ధుణ్ణి చేస్తాయి.

భార్యా సాంగత్యంలేక విరహవేదన అనుభవిస్తూ వెంకయ్య నాయుడు రాధ యింట్లోకి అడుగు పెడతాడు. దొరికిందే సందనుకొని రాధ అతన్ని తన బాహువల్లరిలో బందీగా చేస్తుంది.

రాధను మరిగిన వెంకయ్యనాయుడు లక్ష్మమ్మకు దూరమవుతాడు. భర్త వియోగాన్ని భరించలేక లక్ష్మమ్మ రాధ యింటికివెళ్లి పతిభిక్ష అడుగుతుంది. సాని సాంప్రదాయాల్ననుసరించి రాధ లక్ష్మమ్మను కించపరుస్తుంది.

తనబావ రాధను మరిగాడని తెలిసి లక్ష్మమ్మ అన్న కోటయ్యనా యుడు దాన్ని కొడతాడు. ఇది చూచిన వెంకయ్యనాయుడు మామ గారి యింట్లో వుండడం యిష్టంలేక అడ్డొచ్చిన భార్యను కొట్టి లింగాలపురం వెళ్లిపోతాడు. ముసలప్పనాయుడు పంపున కోటయ్య నాయుడు లింగాలపురంవెళ్లి వెంకయ్యనాయుణ్ణి తిరిగి యింటికి రమ్మని ప్రాధేయపడతాడు. వెంకయ్యనాయుడు ససేమిరా అంటాడు.

పరమసాధ్వి లక్ష్మమ్మ పతివియోగాన్ని భరించలేక తన కూతు రుతో సహా లింగాలపురం వెళ్లిపోతుంది. వెంకయ్యనాయుడు పెద్దన్న సుబ్బానాయుడు అవిడను ఆదరాభిమానాలతో ఆహ్వానిస్తాడు తమ

యింటికి. వెంకమ్మ పిచ్చమ్మలు లక్ష్మమ్మమీద తమ పెత్తనాన్ని చెలాయిస్తారు. లక్ష్మమ్మ కూతుర్ని తనకొడుక్కిచ్చి పెండ్లి చేసుకుంటే రెండు కుటుంబాల ఆస్తి తన కొడుక్కి కలిసి వస్తుందనే ఉద్దేశంతో పిచ్చమ్మ లక్ష్మమ్మతో ఈవిషయం ప్రస్తావిస్తుంది. తన తమ్ముడైన రామయ్యకు తప్ప తన కూతుర్ని మరొకరికి యివ్వనని సవినయంగా చెబుతుంది లక్ష్మమ్మ, దాంతో పిచ్చమ్మకు ఆవిడతల్లి వెంకమ్మకు ఒళ్లు భగ్గున మండుతుంది. లక్ష్మమ్మకు ఏలోటూ రాకండా కనిపెడుతున్న సుబ్బానాయుణ్ణి ఇద్దరూ చేరి మెల్లగా కోటప్ప కొండకు సాగనంపుతారు. పెండ్లి విషయంలో ఎంతకూ వొప్పుకోని లక్ష్మమ్మను వెంకమ్మ పిచ్చమ్మలు గొడ్ల సావిట్లోకి ఈడ్చుకుపోయి నానాబాధలు పెడతారు.

ఇటు భర్త ప్రాపు, అటు అత్త ఆడబిడ్డల ప్రాపులేని లక్ష్మమ్మ తన కూతురు 'పార్వతి మీదనే తన పంచప్రాణాలు నిలుపుకుంటూ జీవయాత్ర చేస్తుంది.

కూతురు పెండ్లి విషయంలో తాము చెప్పినట్లు లక్ష్మమ్మ వొప్పుకునేటట్లు లేదని వెంకమ్మ పిచ్చమ్మలు నిర్ధారణచేసుకొని ఆవిడ ప్రాణానికే ఎసరు బెట్టడానికి పన్నాగం పన్నుతారు. వీరరాఘవులనే వాణ్ణి అడ్డంపెట్టుకొని వాళ్లు హత్యాకాండకు వేదికను కల్పిస్తారు. వాళ్లు చెప్పిన మాటల్ని విన్న వెంకయ్యనాయుడు లక్ష్మమ్మ పాతివ్రత్యాన్ని శంకిస్తాడు. పశుస్వభావ మతనిలో యిప్పుడు ఉత్పన్న మవుతుంది. దాంతో లక్ష్మమ్మను బాకుతో పొడిచి ఆవిడ రక్తాన్ని అతను కళ్లజూస్తాడు. తనుచేసిన తప్పును తెలుసుకోవడానికి వెంకయ్యనాయుడికి ఎంతోసేపు పట్టదు. హత్యాకాండ ఫలితంగా అతనికళ్లు పోతాయి. హత్యాకాండకు వెంకమ్మ పిచ్చమ్మలు కారణభూతులని అతను తెలుసుకుంటాడు. బాకు తీసుకొని వెంబడిపడితే ఆ శనిగ్రహాలు పాడుబడ్డ బావిలో పడి ఊపిరి విడుస్తాయి.

సతీత్వ ధర్మాన్ని నిర్వర్తిస్తూ కన్నుమూసిన లక్ష్మమ్మ దేవతగా వెలుస్తుంది. రామయ్యకు పార్వతికీ లక్ష్మమ్మ మనోరథా న్ననుసరించి ముసలప్పనాయుడు, సుబ్బానాయుళ్ల సమక్షంలో గుడిలో పెండ్లి జరుగుతుంది. లక్ష్మమ్మ బాల దంపతుల నాశీర్వదించి పతికి కండ్లభిక్ష ప్రసాదించి తన పేరును చరితార్థం చేసుకుంటుంది.

అక్కమ్మ

పాటలు

బుఱ్ఱకథ :— 1.

శ్రీకరశుభకర శ్రీనారసింహా, నీకు వందనమయ్యా ॥తందానతాన॥
శ్రీశోభనాచలస్వామి మాకు, శుభముల నీవయ్యా ॥తం॥
పుణ్యచరితలకు ఆలవాలమిా భరతఖండమండీ
తెలుగునాట బల్ వీరగాథలతో వెలసిన పల్నాడు
పల్నాటిసీమను అందమైన లింగాలపురముగలదు
లింగాలపురిలో బంగారువంటి కమ్మవారు గలరు
గుమ్మందాటి బైట కాలిడని కమ్మదొరలువారు
పెద్దకొమరుడు సుబ్బానాయుడుభార్య సుందరమ్మ
రెండవజోడు కోటయ్య తనభార్య సుభద్రమ్మ
అదుగదుగదుగో వారికి తల్లి వెంకమ్మగారు
పేరుచెప్పితే పిట్టలైన మరి నీళ్లు త్రాగవండీ
తల్లికల్లారు ముద్దుకూతురు పిచ్చమ్మగారు
గుట్టుగాను సంసారముచేసి గౌరవమందారు
సొగసుకాడు ఒక సోకుగాడు వెంకయ్యనాయుడండీ
పెండిలికాని మూడోకొడుకు మురిపెముగాతాను
అతని నేస్తుడు బ్రహ్మసాని రామయ్యను గూడుకొని
కోడెలకోసం గ్రామాలన్నీ కలియ దిరుగుతారు
తిరిగి తిరిగి ఆ వెంకయనాయుడు దుర్గికొచ్చినాడు
దుర్గిలోన బల్ పేరుగన్న కమ్మదొరలు దిగుమర్తివారు
సిరిసంపదలకు కుబేరుడండీ ముసలప్పనాయుడు
అతని కొమరులు కోటయ్య రామయ్యలిద్దరండీ
ఇద్దరితోన ముద్దులకూతురు శ్రీమహాలక్ష్మమ్మ


లక్ష్మమ్మ

వెలసినదండీ కులగౌరవము|కలకాలమునిలుప
పుత్తడిబొమ్మ శ్రీలక్ష్మమ్మ ఉత్తమురాలండీ
కలకలలాడే కన్నెపడుచు శ్రీకాంతుని తలచిందీ
మిసమిసలాడే తులసిబృందకు పూజచేస్తోంది
తందానతాన తాన తందనానా॥

ఆడపిల్లలు :— 2.

అట్లతద్దోయ్ — అట్లతద్దోయ్
అట్లతద్దోయ్ — ఆరట్లోయ్
ముద్దపప్పోయ్ — మూడట్లోయ్
పీటకింద పిడికెడు బియ్యం
పిల్లలారరండోయ్ పిల్లలారరండోయ్ ॥అట్ల॥

చెమ్మచెక్క|చేరడేసి మొగ్గ
రత్నాల చెమ్మచెక్క రంగులెయ్యంగా
ముత్యాల చెమ్మచెక్క ముగ్గులెయ్యంగా
అట్లుపొయ్యంగా ఆరగించంగా
పగడాల చెమ్మచెక్క పందిరెయ్యంగా
పందిట్లో లక్ష్మమ్మ పెండ్లిచెయ్యంగా
చిప్పచిప్పగోళ్ళు సింగరాజురాళ్ళు
మాతాతగోళ్ళు|మండాపగోళ్ళు
ఒప్పులకుప్ప ఒయ్యారి భామా
వలపులకుచ్చు వాలు మొగ్గ
సన్నబియ్యం ఛాయపప్పు
సన్నబియ్యం ఛాయపప్పు



ఆడపిల్లలు & లక్ష్మమ్మ:—
ఊగాలోయ్ తద్ది ఉయ్యాలోయ్
చేవైనా లావైనా చింతకొమ్మలే
చేరి వేలాడే ఉయ్యాలోయ్
చిగురు చెదరకే కాయకదలకే
చిత్తమలర్చే ఉయ్యాలోయ్
చిత్తమలర్చే ఉయ్యాలోయ్
చందమామతోను చుక్కలతోను
అందాల పోటీ చెయ్యాలోయ్
ముద్దుముచ్చటల మురిపాలొలికే
ఊగాలోయ్ ఊగాలోయ్ ఊగాలోయ్

లక్ష్మమ్మ:— 3.
ఏమని - ఏమేమని - ఏమేమని
నాహృదిలోపల కోరిక యేదో
నాట్యము సేయును తీయని పాటై
కమ్మ కమ్మని పూవుల తావులు
పలుకరించు పూరేకులచాటై
హృదిలో కోరిక ఏమేమని ఏమేమని ఏమేమని
ఝుం ఝుం ఝుమ్మని పూవు పూవుపై
తుమ్మెద రొదతో
యీ వసంతమే కేళిసేయగ
హృదిలో కోరిక యేమేమని, యేమేమని,! యేమేమని

4.

తద్దీం ధీంత తననాం తోం తదర
తకిట ధీం తరికిటతక నాదరికిటతక తరికిటకిట తక
నాదరిదీం నాదరిదీం తదియేనదరి ధీంత
తదరెదాని తోందరి దాని తిరునాదర దర్త్రదీం
తాఝుణుతక ధీంత తకఝుణుతక ధీంత



తరికిటకిట తక తధి త్తళాంగు తోం.
తకధి త్తళాంగు తోంతక తదిగిణతోం.
సుదతి నీకు తగిన చిన్నదిరా
సురత కేళికది బలుసూటిరా ॥సుద॥
సదయుడైన వెంకటేశ్వరా నిను
సరగున రమ్మనెరా సమయమురా ॥సుద॥

వెంకయ్య నాయుడు & లక్ష్మమ్మ :— 5.

వెం॥ నా॥ ఊయల ఊపనా సఖీ
ల॥ తియ్యగా పాడనా
మీదూయల ఊపగ ఊగనా ॥తియ్యగా॥
వెం॥ నా॥ జీవితమే ఊయలగా కలగా
నీ వేకలలో తీయదనముగా ॥ఊ॥
ల॥ ప్రకృతియే నేనుగా
పురుషుడు మీరుగా
ఆకాశము భూమియూ ఏకముగా
వెం॥ నా॥ & ల॥ ప్రకృతి పురుష లీలయె ఊయలగా
ప్రణయ మధురడోలిక ఊయలగా
ల॥ భావగగనపు టంచులు మీరి
దేవలోకపు సీమలు చేరి
వెం॥ నా॥ & ల॥ ఏలుదమా ఈ జగమంతా
మల్లిచిమనుజాలా చింతావంతా
ల॥ తీయగా పాడనా
వెం॥ నా॥ ఊయల ఊపనా
ల॥ తీయగ పాడనా
వెం॥ నా॥ ఊయల ఊపనా ఊయల ఊపనా ఊయల ఊపనా

కవాలీపాట :— 6.

స్త్రీ॥ నేనే విరజాజినైతే
నీవే వనమాలివైతే

యిరువురమూ కోనలూసాగీ

పెనవేసీకొందాం

ఆహా పెనవేసీకొందాం

నీవే జాబిల్లివైతే

నేనే రాతిరినైతే

యిరువురమూ వెన్నెలలోకి

ఏకమౌదాం ఆహా ॥యిరు॥

పురుషుడు॥ ఓ విరజాజిపువ్వా

ఒక్కింత కనువిచ్చి చూచావా

నాతనువెల్లా పులకాంకురములై

చిగిరించునే

నీవే విరజాజీవైతే

యిరువురమూ కోనలూసాగీ

పెనవేసీకొందాం

మరోపురుషుడు॥ ఏకాకివై నీవు ఓరాత్రిరాణీ

తోటతరువుల వెన్క

రారాదుఅంటే తులినీల

లాకాశమార్గాన అట్టే నేను తేలివస్తాం

నీనీలి మేలి ముసుగును యిట్టే తొలగిస్తాం

రాధ:— 7.

అ॥ప॥ వారిజముఖి నీవు వచ్చేవేళను కొని

కోరికతో వేణుగోపాల స్వామిని

ప॥ దారిచూపు చున్నదీ నీకుప్రియ

శరశాక్షి ఒక చిన్నది

చ॥ వెన్నెలగాయగ వేడ్కమీరగా
మంచి సన్నజాజి విరులు సరులను గంధము
పన్నీరు చెంబును పడకటింటిలో నుంచి
వన్నెలాడి తలవాకిట నిలచి ॥దారి॥

వెంకయ్యనాయుడు :— 8.


ఏల యీ విషాదము
నాకేలరాదు మోదము
హృదయములో మా కోర్కెలు
మధురముగ ఫలింప కుండ ॥ఏల॥
వెన్నెలయిటు విరగ కాసి
నను గేలి సేయ నేల - నను గేలి సేయ నేల ॥ఏల

రాధ:— 9.

ఓహో కృష్ణా ఓహో కృష్ణా
నీ రాధను నేనూ కృష్ణా ॥ఓహో॥
దాచితి నావలపే
నీకోసమే నీకోసమే
వేచితి నీకోసమే నీకోసమే ॥ఓహో॥
వెన్నెలరాత్రుల విరహాంబుధినా
కన్నెవలపులూరెను నీకై
యెన్నినాళ్ళరా యీ సౌందర్యము ॥ఓహో॥
వన్నెలు దిద్దితినో నీకై

లక్ష్మమ్మ :— 10.

ఆశా హర్మ్యము కూలె
నిలుపుకొన్న నా బొమ్మల కొలువే



మలినమాస్త్రము ధ్వంస మొనర్చె
పయన మొనర్చితి మెంత కాలమో
ప్రణయ పథమ్మున
ప్రియములైన మన అడుగు జాడలే
పెనుతుపానులో చెరిగి పోవునే
మధురస్మృతులాలికే యాతావులే
హృదయము చీల్చే బాకులూ
యీ సోపానము లిక నా ప్రణయ
సమావేశమ్ములకో
నామృతి కోరకో
మా యెడదల సేకము చేసిన
ఊయలే ఊరిత్రాడోయిక
ఊయలే ఊరిత్రాడోయ్

రాధ :— 11.

హృదయవీణ నాహృదయవీణ
హృదయవీణ నీ మృదుకరాలతో
మ్రోయింపగదోయీ
హాయిహాయీ యీ వెన్నెల రేయీ
హాయి హాయి హాయీ ॥హృద॥
లావణ్య జలధిలోన
తారుణ్యనౌకలో నా హా
ఆనంద లోకమునకూ
తేలుచు పోదామోయ్ ॥హృద॥

లక్ష్మమ్మ :— 12.

చిన్ననాటి స్వప్నసీమా
కన్నయూరూ విడువలేమూ



ఎంతహాయి ఎంతహాయీ
చింతాచీకులేని చిన్నవాడా
ఎంతవంతా ఎంతవంతా
ఎదిగీ లోకమెరుగుకొలదీ నేడూ
తల్లిమరచి తండ్రిమఱచి
చెలులా బంధువులనూ
కల్లలనుచు ప్రియములైనవెల్లా
మఱచిపోవలెను
॥చిన్ననాటి॥

లక్ష్మమ్మ :— 13.

జోజోజో చిట్టినాతల్లీ
జోజోజో పున్నమజాబిల్లీ ॥జో॥
ఏడవకే నాతల్లి కన్నారిదాన
నీకనులానీలాలు నేజూడలేనే
ఏదేదినాపాప నీబోసినవ్వూ
మంచులో విరిసేటి తెలిమల్లెపూవు
నాపాపకిద్దరూమామాలున్నారు
మామల్లుఇస్తారు మంచిజాగీరూ
పెద్దదైనాతల్లి తనయిల్లుచేరు
అంతాలో నాపాప కష్టాలుతీరూ ॥జో॥

కోరస్ :— 14.

అమ్మాలక్ష్మమ్మా లక్ష్మమ్మా
దేవతైవెలసినావమ్మా లక్ష్మమ్మా
దేవతై వెలసినావమ్మా లక్ష్మమ్మా
దేవతై వెలసినావమ్మా లక్ష్మమ్మా
పావననిమహిమపొగడ బ్రహ్మకుతరమ
దేవతైవెలసినావమ్మా లక్ష్మమ్మా



ఏరికైన బాధ లేవమ్మా ఏది
నినుతలచితే తల్లి లక్ష్మమ్మా
కోరికలుతీరుగాదమ్మా ఏవేళ నిను
కొలచితే తల్లి లక్ష్మమ్మా లక్ష్మమ్మా
దేవతవై వెలసినావమ్మా లక్ష్మమ్మా
పరమపాతివ్రత్యనిరతతా
సీతాదిత్యాగశీలలతో వచ్చినావటమ్మా

పలనాటిసీమలో మా తెలుగు భూమిలో
నీ ఆలయాలు నూటికి మించెనమ్మా ॥పల నాటి॥

దేవతవై వెలసినావమ్మా లక్ష్మమ్మా
దేవతవై వెలసినావమ్మా లక్ష్మమ్మా ॥దే॥

వచనం :— 15.

ఆ విధంగా ఆ లక్ష్మమ్మదేవి గుడిలోనే, ఆయమ్మ, కొమార్తెయైన పార్వతమ్మను తన తమ్ముడు రామయ్యకిచ్చి వివాహం చేశారయ్యా ఆతల్లి హృదయంలో కోరిక నాటితో యీడేరింది.

అప్పుడేం జరిగిందంటే :—

పసుపు కుంకుమలు బండ్లుగతోలి పూజలుచేస్తారు
కోరినవారల కోర్కెలుదీర్చే గొప్పదేవతండీ
బిడ్డలులేని గొడ్రాళ్లకు తాబిడ్డల నిస్తోంది
కన్నులులేని కబోదులకు మరి కన్నులనిస్తోంది
పేదవారలకు పెన్నిధులొసగి ప్రేమతో చూస్తోంది
సాటిలేని పల్నాటి సీమలో నూటిగ వెలిసింది
చెప్పినవారికి చూచినవారికి శుభములనిస్తోంది
తల్లి లక్ష్మమ్మ పేరు ధరణిలో స్థిరముగ నిలచింది
తందానతాన । తానతందనానా॥